





నవభూమి

తెలంగాణ

అనుబంధం

21 ఏప్రిల్,2025 సోమవారం పేజిలు:3

www.epaper.navabhoomi.in


# ఏ కష్టం వచ్చినా.. అండగా బీఆర్ఎస్

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**మైలార్‌దేవ్‌పల్లి-నవభూమి:** తెలంగాణ ప్రజలకు రక్షణ కవచమే గులాబీ జెండా అని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అడుగడుగునా ప్రజలను మోసం చేస్తూ కాలం వెల్లదీస్తున్నదని మండిపడ్డారు. 'కాంగ్రెస్‌కు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి పైసలు లేవంట.. కానీ మూసీకి మాత్రం లక్ష కోట్లు ఖర్చు చేస్తారంటా.. వీరి అబద్ధపు మాటలు వింటుంటే ప్రజలకే చిరాకు వస్తున్నది' అని అన్నారు.

తెలంగాణ భవన్‌లో ఆదివారం కేటీఆర్ సమక్షంలో అత్తాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వనం శ్రీరామ్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ కార్తిక్‌రెడ్డిలతో కలిసి పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**420 హామీలు ఇచ్చి..**

420 హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మాయమాటలతో మభ్యపెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇండ్లు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లల ఉంటే ముట్టుకోరని, హైడ్రా పేరుతో పేదల ఇండ్లు మాత్రం కూల్చుతున్నారన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా మతం పేరుతో ఓట్లు అడగడమే బీజేపీ పనిగా మారిందన్నారు.

ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అప్పారెడ్డి ముఖేశ్, పుప్పాల లక్ష్మణ్, అత్తాపూర్‌మాజీ కార్పొరేటర్ విజయ జంగయ్య, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో యువకుడి హత్య

## నాగోల్ చౌరస్తాలో కత్తితో పొడిచి చంపిన స్నేహితుడు



**ఎల్బీనగర్-నవభూమి:** పాత కక్షలతో ఓ యువకుడు హత్యకు గురైయ్యాడు. ఈ సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలి పిన కథనం ప్రకారం.. నాగోల్‌కు చెందిన పంగా మనోజ్( 24), తన స్నేహితుడు బందె ల వంశీ( 21) తో కలిసి శనివారం అర్ధ రాత్రి 1:50 గంటల సమయంలో నాగోల్ ఫ్లైఓవర్ యూటర్న్ వద్ద రోడ్డు పక్కన ఉన్న ఓ టిఫిన్ బండి వద్ద యాక్టివాపైన కూర్చొని టిఫిన్ చే స్తున్నారు.

అదే సమయంలో మనోజ్ స్నేహి తుడు జయపురి కాలనీకి చెందిన సంజయ్ , మహేశ్ , మరో స్నేహితుడు ముగ్గురు కలిసి బైక్‌పై వచ్చి సంజీవ్ తన వెంట తెచ్చుకున్న కత్తి తో మనోజ్‌ను కడుపులో కత్తితో పొడవగా అక్కడికక్కడే మృతి చెందాడు.

అడ్డుకోబోయిన స్నేహితుడు వంశీపై సంజయ్ కత్తితో దాడి చేయగా అతనికి గాయాలయ్యాయి. సమాచారం మేరకు కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహం వద్ద బోరున విలపించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మాని యా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మిల్లర్ల సిండికేట్! వారు చెప్పిందే ధర!!

- పట్టించుకోని అధికారులు
- కొన్నది లేదు, మిల్లులకు తరలించేది లేదు
- కోత లేకుండా మిల్లుల్లో దిగడం కష్టమే
- గత్యంతరం లేక తక్కువ ధరకే మిల్లర్లకు అమ్మకం
- రైతులు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమే

**మణుగూరు ఏప్రిల్ 20 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలంలో 2024-25 యాసంగి సీజన్ ధాన్యం సేకరణకు సంబంధిత శాఖ అధికారులు అంతా సిద్ధం చేశామని ప్రకటనలు చేసుకుంటున్నారు తప్ప, అవి క్షేత్ర స్థాయిలో ఏ మాత్రం ఫలితాలివ్వడం లేదని రైతులు వాపోతున్నారు. మొత్తం 194 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, వాటిలో 130 డిసిఎంఎస్ కేంద్రాలు, 14 ఐకెపి కేంద్రాలు, 10 మార్కెటింగ్ విభాగ కేంద్రాలు మరియు 40 (గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ (జిసిసి) కేంద్రాలు ఉంటాయని జిల్లా పౌర సరఫరా అధికారి తెలిపారు.

**పేరుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలు**

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. కాని అవి పేరుకు మాత్రమే కొనుగోలు కేంద్రాలుగా చెలామణి అవుతున్నాయి తప్ప క్షేత్ర స్థాయిలో కొనుగోళ్లు జరుగడం లేదు. ఓవైపు మబ్బులు వస్తుండటం, అక్కడక్కడ జల్లులు పడుతుండటం.., మరోవైపు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు లబోదిబో మంటున్నారు%ొ% జిల్లాలో దాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు నేరుగా సంబంధిత శాఖ అధికారులకే ఫిర్యాదులు చేస్తున్నారు

**కొన్నది లేదు.. మిల్లులకు తరలించేది లేదు**

మణుగూరు మండలం పలు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంతవరకు ప్రారంభించలేదు. పేపర్లలో వార్తలు వచ్చిన వెంటనే హడావిడి చేస్తున్న అధికారులు రైతులకు ఏమాత్రం ఉపయోగకరమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. రైతులు నేరుగా జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంత వరకు ఈ కేంద్రాల నుంచి ధాన్యం కొన్నది లేదు.. మిల్లులకు తరలించినది లేదు%ొ

**ఒక్కసారిగా పోటెత్తడంతో ధర తగ్గింపు**

ప్రస్తుత వాతావరణ మార్పుల కారణంగా వర్షం పడితే ధాన్యం తడిచిపోతుందనే భయంతో రెండు రోజులుగా రైతులు ధాన్యం ట్రాక్టర్లతో మిల్లులకు పోటెత్తారు. అదే అదనుగా వివిధ రకాల కొర్రీలు పెడుతూ ధర తగ్గించేశారు. మద్దతు ధర గ్రేడ్-ఏ రకానికి (సన్న ధాన్యం) రూ. 2,320గా ప్రభుత్వం నిర్ణయించింది. ఐకేపీ కేంద్రాల్లో విక్రయిస్తే క్వింటాల్కు రూ. 2,320 మద్దతు ధరతోపాటు రూ. 500 చొప్పున బోనస్ వస్తుంది. ఈ లెక్కన రైతుకు క్వింటాలు రూ. 2,820 ధర లభిస్తుంది. అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించాలంటే రోజుల తరబడి ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టాల్సి వస్తుంది. ధాన్యంలో తేమ 17 శాతం వరకు ఉంటేనే ప్రభుత్వం కొనుగోలు చేయడంతోపాటు బోనస్ చెల్లిస్తుంది. ఈ క్రమంలో వర్షం పడి ధాన్యం తడిచిపోతే ఇక అంతే సంగతులు. పైగా జిల్లాలో ప్రభుత్వ పరంగా సాధారణ రకం ధాన్యం కొనుగోళ్లలోనే వేగం పుంజుకోలేదు. ఇక సన్నధాన్యం కొనుగోళ్లే ప్రారంభం కాలేదు. ఈ బాధలన్నీ పడలేక రైతులు మిల్లర్లను ఆశ్రయిస్తున్నారు.

**మిల్లర్లు చెప్పిందే రేటు**

పదిరోజుల కిందట సన్నాలకు క్వింటాలు రూ. 2,600... ఇప్పుడు వాటి ధర. 2,200 గత్యంతరం లేక, వేచి ఉండలేక తక్కువ ధరకే మిల్లర్లకు అమ్మకం మిల్లర్ల సిండికేట్ను పట్టించుకోని అధికారులు మిల్లర్లు సిండికేట్గా మారి ధాన్యం ధర తగ్గించేశారు.

**ప్రకటనలకే పరిమితమవుతున్న అధికారులు**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించామని చెబుతున్న అధికారులు క్షేత్ర స్థాయిలో అవి ఏమేరకు జరుగుతున్నాయో పరిశీలించడంలో పూర్తిగా విఫలమయ్యారు. జిల్లా కలెక్టర్ రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశిస్తున్నా అవి ఏమాత్రం అమలు కావడం లేదు. దీనితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంత మంది రైతులు చేసేదేమి లేక తక్కువ ధరకు సమీప మిల్లులకు అమ్ముకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



**వీపనగండ్ల, ఏప్రిల్ 21 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999- 2000 విద్యా సంవత్సర విద్యార్థులు ఆత్మీయంగా ఆదివారం పాఠశాలలోకలుసుకొని తమ పాఠశాల సంఘటనలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు ఆత్మీయంగా శాలువా కప్పి సన్మానించారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ,,, మీరు నేర్పిన క్రమశిక్షణతో ఉంటూ జీవితంలో మేమందరం వివిధ రంగంలో స్థిరపడ్డామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గత స్మృతులను గుర్తుచేసుకొని ఆనందంతో ఆత్మీయ సమ్మేళన నిర్వహించుకున్నారు

# వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శిగా వీపనగండ్ల గ్రామ వాసి మండ్ల కురుమయ్య ఎన్నిక



**వీపనగండ్ల, ఏప్రిల్ 21 నవభూమి-** వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నూతన కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం వనపర్తి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అడ్ హక్ కమిటీ చైర్మన్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి ఈ. కురుమూర్తి గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ఎన్నికల నిర్వహణకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ కే జగదీశ్వర్ యాదవ్,రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి మహేందర్ రెడ్డి, ఎన్నికల అబ్జర్వర్ నర్సింలు, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ పరిశీలకులుగా బాల రాజయ్య విధులు నిర్వహించారు. ఈ ఎన్నికలో ఎన్నుకున్న సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. నూతన అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా మండ్ల కురుమయ్య, చైర్మన్ గా పద్మజా రెడ్డి, అధ్యక్షులుగా పి.వెంకటేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా గోపాల్ , ఉపాధ్యక్షులుగా దామోదర్, అశోక్, వెంకటయ్య ,సురేష్, వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా తిరుపతయ్య, చంద్రశేఖర్ గౌడ్, కిషోర్ నాగరాజు, కమలాకర్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా మద్దిలేటి, వెంకట రాములు ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి రాష్ట్ర కబడ్డీ రథసారథి జగదీశ్వర్ యాదవ్, మహేందర్ రెడ్డి, అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ కబడ్డీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, నిబద్ధతో నిజాయితీతో అసోసియేషన్ నిబంధనకు లోబడి విధులు నిర్వహిస్తామని అన్నారు

# అశ్వారావుపేట అపోస్తుల రాజ్ఞి దేవాలయంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 20 నవభూమి:** అశ్వారావుపేట లోని రోమన్ క్యాథలిక్ చర్చి విచారణలో ఏసు పునరుత్థాన మహెూత్సవ వేడుకలు రే.వ.ఫాదర్ టోనీ ప్రసన్న ఆధ్వర్యంలో పూజలు శనివారం అర్ధరాత్రి నుంచే ఘనంగా నిర్వహించారు.

# చైన్ స్నాచింగ్ దొంగ అరెస్టు

## ■ 24 గంటలు గడవకముందే కేసును చేధించిన పట్టణ పోలీసులు




**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ పోలీసులు 24 గంటలు గడవకముందే చైన్ స్నాచింగ్ కేసును ఛేదించి,దొంగను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశం ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ లో తెల్లవారుజామున ఒకరి ఇంట్లో కిటికీ పక్కన మొబైల్ ఫోన్ పెట్టి పడుకున్న బుర్ర రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి యొక్క మొబైల్ ఫోన్ అదేవిధంగా ఆ ఇంటి ఎదురుగా ఉన్న మరొక ఇంట్లో కిటికీ పక్కన నిద్రిస్తున్న ఇరుముల్ల శరణ్య అనే మహిళ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడుని గుర్తు తెలియని దొంగ లాక్కుని అక్కడి నుండి బైక్ మీద పారిపోయాడు. ఈ సంఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు రెండు కేసులు నమోదు చేసి ఉన్నతాధికారుల ఆదేశానుసారం సిసిఎస్ పోలీసుల సహకారం తో బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు పరిశీలించి చూసి,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితుని ఆచూకీ కోసం వెతకగా ,పోలీసులకు ఉన్న సమాచారం మేరకు ఈ చైన్ స్నాచింగ్ చేసిన దొంగ గోదావరిఖని , కాకతీయ కాలనీ కి చెందిన గుంజ ఇమాన్యుల్ గా గుర్తించారు. వెంటనే పోలీస్ బృందాలు ముఖ్యమైన ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రి చౌరస్తా వద్ద ఎఫ్ జెడ్ బైక్ మీద వెళ్తున్న నిందితుడిని గుర్తించి బైక్ తో సహా అతన్ని పట్టుకొని తనిఖీ చేయగా అతని జేబులో అందాద మూడు తులాల బంగారు పుస్తెలతాడు మొబైల్ ఫోన్ దొరికాయని తెలిపారు. నేరస్తుడు జల్సాలకు అలవాటు పడి దొంగగా మారాడని ఇతనీపై గతంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కూడా దొంగ తనం కేసు నమోదయిందని తెలిపారు. 24 గంటలు గడవకముందే ఈ రెండు కేసులను చేదించడంలో ప్రముఖ పాత్ర వహించిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ ఐ రాజశేఖర్, కాసిపేట ఎస్సై ప్రవీణ్, క్రైమ్ టీం సిబ్బంది జంగు, రాకేష్, మహేష్, వెంకటేష్, అదేవిధంగా సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్ , సతీష్ లను అభినందించి వారికి రివార్డు అందజేశారు

# అంగరంగ వైభవంగా డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ



**మోమిన్ పెట్ (నవభూమి ప్రతినిధి)-** మోమిన్ పేట్ మండలం సయ్యదల్లిపూర్ మరియు మర్పల్లి మండలం పంచలింగాల గ్రామాలలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ . పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు. రాజ్యాంగ ప్రదాత, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీం రావు అంబెడ్కర్ గారి విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు. అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో తల్లిదండ్రులు. రాంజీ మలోజీ సాక్వాల్, భీమాబాయ్ లకు జన్మించారు, వారి పూర్తి పేరు భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్. అంటరానితనం, కుల వివక్షను ఎదిరించి ఉన్నత విద్యాభ్యాసం చేశారు. అసమానతలు, అస్పృశ్యత సంకెళ్ళను చేదించి భారతదేశమే కాదు ప్రపంచ గుర్తింపు పొందిన గొప్ప మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ . దేశంలో సుపరిపాలన జరిగి అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలనే సంకల్పంతో రిజర్వేషన్లను కల్పించారు. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు. అంబెడ్కర్ ఎవరెస్టు శిఖరం లాంటి మేరు నగధీరుడు. అంబేద్కర్ అనేది ఒక పేరు కాదు, అది ఈ దేశ ప్రజల జీవన రేఖ. దళిత, బడుగు బలహీన వర్గాల జీవితాలకు వెలుగును ఇచ్చిన సూర్యుడు. అంబెడ్కర్ వ్యక్తి గా కాదు ఒక శక్తిగా మనందరి శరీరాలలో ప్రవహిస్తున్నారు. ఈ భూ ప్రపంచం ఉన్నంత వరకు అంబేద్కర్ గారి పేరు ఉంటుంది. ఈరోజు ఢిల్లీ నుండి గల్లీ వరకు పార్లమెంట్ నుండి గ్రామ పంచాయతీ ల వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన సజావుగా జరుగుతున్నది అంటే దానికి కారణం అంబేద్కర్ రూపకల్పన చేసిన రాజ్యాంగమే.

అంబెడ్కర్ ఒక కులానికో, మతానికో సంబంధించిన వారు కాదు, వారు ఈ దేశ ప్రజల ఆస్థి. ఈరోజు దేశంలో అట్టడుగు వర్గాలు విద్య, ఉద్యోగాలలో తమ వాటాను పొందుతూ, రాజకీయ రంగాలలో కీలకమైన పదవులలో ఉంటున్నారు అంటే దానికి కారణం అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు మాత్రమే. తెలంగాణ గడ్డపై ప్రజాప్రభుత్వం ఉన్నంత కాలం దళిత, గిరిజన, బహుజన వర్గాలకు ఏ లోటూ ఉండదు. జీవనది ఎల్లప్పుడూ ఎలా ప్రవహిస్తుందో అలాగే అంబెడ్కర్ గారి విజ్ఞానం శతాబ్దాల పాటు ఈ దేశ యువతకు స్ఫూర్తిని ఇస్తుంది. పూరి గుడిసెలో, దళిత వాడలలో, గిరిజన గూడేలలో పుట్టిన వారు కూడా దేశ అత్యున్నత పదవులు పొందుతున్నారు అంటే దానికి ఏకైక కారణం అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు అనే బ్రహ్మాస్త్రం. అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి పరిపాలన సాగుతుంది. దేశ చరిత్రలోనే మొదటిసారిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణలో %ాజ% వర్గీకరణ అమలు ప్రారంభించారు. ఈ సందర్భంగా దళిత సోదరులందరికి నా శుభాకాంక్షలు. %ాజ% ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్ లో 40 వేల 232 కోట్ల రూపాయలను కేటాయించింది. దళిత, గిరిజన, బీసీ బిడ్డలకు సంబంధించిన సంక్షేమ హాస్టల్ లో గతంలో ఎప్పుడూ లేని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 200 శాతం కాస్మొటిక్, 40 శాతం మెస్ చార్జీలను పెంచింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నారు. దీనితో పేద దళిత, గిరిజన, బీసీ వర్గాల పిల్లలకు న్యాయం జరుగుతుంది. రాజ్యాంగం కింద మనం ఎలా స్వేచ్ఛగా బతుకున్నామో భవిష్యత్తు తరాలకు కూడా తెలపాలి అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో నేటి యువత తమ జీవిత లక్ష్యాలను సాదించి ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో సయ్యద్ అలీ పూర్ గ్రామ యువకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





## శ్రీ సీతారామచంద్రస్వామి వారి విగ్రహా పునః ప్రతిష్ఠా మహెూత్సవం

### పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా





**కొత్తగూడెం ఏప్రిల్ 20 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ళ లో వేంచేసియున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర, లక్ష్మణ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహెూత్సవ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఆలయ అర్చక సిబ్బంది వారికి సంప్రదాయ బద్దంగా ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.

## ప్రజావాణి రద్దు: కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం ఏప్రిల్ 20 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం,అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి రద్దు చేసినట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐడిఓసి కార్యాలయానికి రావద్దని సూచించారు.

## చైన్ స్నాచింగ్ దొంగ అరెస్టు

### 24 గంటలు గడవకముందే కేసును చేధించిన, పట్టణ పోలీసులు

**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణ పోలీసులు 24 గంటలు గడవకముందే చైన్ స్నాచింగ్ కేసును ఛేదించి,దొంగను అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులసమావేశం ఏర్పాటు చేశారు.బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని స్థానిక హనుమాన్ నగర్ లో తెల్లవారుజామున ఒకరి ఇంట్లో కిటికీ పక్కన మొబైల్ ఫోన్ పెట్టీ పడుకున్న బుర్ర రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి యొక్క మొబైల్ ఫోన్ అదేవిధంగా ఆ ఇంటి ఎదురుగా ఉన్న మరొక ఇంట్లో కిటికీ పక్కన నిద్రిస్తున్న ఇరుముల్ల శరణ్య అనే మహిళ మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడుని గుర్తు తెలియని దొంగ లాక్కుని అక్కడి నుండి బైక్ మీద పారిపోయాడు.ఈ సంఘటన పై సమాచారం అందుకున్న పోలీసులు రెండు కేసులు నమోదు చేసి ఉన్నతాధికారుల ఆదేశానుసారం సిసిఎస్ పోలీసుల సహకారం తో బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు పరిశీలించి చూసి,సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిందితుని ఆచూకీ కోసం వెతకగా ,పోలీసులకు ఉన్న సమాచారం మేరకు ఈ చైన్ స్నాచింగ్ చేసిన దొంగ గోదావరిఖని , కాకతీయ కాలనీ కి చెందిన గుంజ ఇమాన్యుల్ గా గుర్తించారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్

# నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: మంత్రి జూపల్లి





**వీపనగండ్ల ఏప్రిల్ 21 నవభూమి-** మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను సాధించిన పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచాలి,,, రాష్ట్ర మంత్రి జూపల్లి,, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ను జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠామకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమమని, ఈ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టర్ ను మంత్రి జూపల్లి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ,,,నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోన్ని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో కలిసి కట్టుగా విచ్చేసి కార్యాచరణలో భాగస్వామ్యం కావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు, స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. అలాగే దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని నిర్దేశం చేశారు.

అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని.. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నానని చెప్పారు. రూ. 5 కోట్ల నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి రూ. 2 కోట్లను గ్రంథాలయాలు, క్రీడల అభివృద్ధికి కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతీ గ్రామనీకి లక్ష రూపాయల చొప్పున గ్రంథాలయాల అభివృద్ధికి మొత్తం రూ. 1 కోటి, అదే విధంగా ప్రతీ గ్రామానికి లక్ష రూపాయల క్రీడల అభివృద్ధికి మొత్తం రూ. 1 కోటి కేటాయించనున్నట్లు వెల్లడించారు.

మహాత్మా గాంధీ, డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి పూలే వంటి మహానుభావుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, సిద్ధాంతాలు వారు సాధించిన విజయాలను తెలిపే పుస్తకాలను గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇల్లెందు సిఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు





**ఇల్లెందు టౌన్ ఏప్రిల్ 20 నవభూమి ప్రతినిధి:**-పట్టణంలోని స్థానిక కోర్ట్ ఏరియాలో ఉన్న సిఎస్ఐ చర్చి లో ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. చర్చిని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపనులు నిర్వహించినారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రేవా. జాన్ బాబురావు మాట్లాడుతూ ఈస్టర్ పండుగ క్రైస్తవులకు ఎంతో ముఖ్యమైన పండుగని ప్రపంచంలోని క్రైస్తవులు అందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకుంటారని, బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే రోజున సిలువ వేసిన మూడో రోజున అనగా ఆదివారం రోజున పునరుద్దాన అయిన ఈ రోజున మరణాన్ని జయించిన లేచిన అతి పవిత్రమైన ఈ రోజు ఈస్టర్ యావత్ ప్రపంచమంతా పండుగ చేసుకుంటుందని ఆయన అన్నారు. తాను మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజు నుండి 40 రోజుల వరకు యేసుక్రీస్తు ఈ భూమి మీద సంతరించి సంచరించినాడు. వందలాది మందికి దర్శనమిస్తూ శిష్యులను ఆశీర్వదించి ఆపై సకల లోకానికి రక్షణ సువార్తను చాటమని తన శిష్యులకు చెప్పి స్వర్గరోహున అయినాడు. కొన్ని ప్రాంతాలలో హెూలీ వీక్స్ లోని అన్ని రోజులను వేడుకగా నిర్వహిస్తారని, మన ప్రాంతంలో ఎక్కువగా బట్టల ఆదివారము గుడ్ ఫ్రైడే ఈస్టర్ తినాలని పండగ చేసుకుంటారని, అలాగే 40 రోజుల నుంచి ఉపవాస దీక్షలో ఉన్న క్రైస్తవులు శనివారంతో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ చర్చ్ పాస్టర్ జాన్ బాబురావు, సెక్రెటరీ తోకల ఏసురత్నం, ట్రెజరర్ జయరాజ్, డి నవీన్, వి నవీన్, ఏలియా, భాగ్య, దారతి, సుకన్య, యూత్, సంఘ పెద్దలు పాల్గొన్నారు

## జమలాపురంలో ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 20 :** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు75వ జన్మ దిన వేడుకలను తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు.పేద ప్రజల సంక్షేమం కోసం ప్రతిక్షణం తపించే దార్శనికుడు చంద్రబాబు అని పార్టీ శ్రేణులు కొనియాడారు.ఈనాటి యువత విదేశాల్లో వివిధ వృత్తుల్లో రాణిస్తూ బంగారు భవిష్యత్తు సాధిస్తున్నారంటే అది చంద్రబాబు చలవే అని వాసిరెడ్డి శివకుమారి అన్నారు.వాసిరెడ్డి దుర్గాప్రసాద్,మేడ భాను ప్రతాప్,రాజా అధ్యక్షతన జరిగిన వేడుకల్లో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, మేడ నాని,వాసిరెడ్డి శివకుమారి కేక్ కట్ చేసారు.ఈసందర్భంగా వారుమాట్లాడతూ తెలంగాణలో కూడా చంద్రబాబు నాయ కత్వంలో టిడిపి ప్రభంజనం సృష్టించ బోతున్నదని అన్నారు.